జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 30 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



## చెరువులో విష ప్రయోగంతో చేపలు మృతి



**హాలియా,ఏప్రిల్29(ప్రజా జ్యోతి) :** అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ చినుకుంట చెరువులో అనుమానస్పద స్థితిలో చేపలు మృతి చెందిన సంఘ ౖటన మంగళవారం వెలుగులోకి వచ్చింది.మత్స్యకార సంఘం సొసైటీ లీజుకు ఇవ్వగా గుత్తే దారులు ప్రభుత్వం అందించిన చేపలతో పాటు మరికొన్ని మేలు రకం చేపలు పెంచుతుండగా అవి సుమారు కేజీ నుండి రెండు కేజీల వరకు పెరిగాయి.గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో విష ప్రయోగం చేయడంతో సుమారు ఐదు క్వింటాళ్ళకు పైగా చేపలు చనిపోయి



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- 80% భూ సమస్యలు తహసిల్దార్ వద్దని పరిష్కారం
- ధరణితో కలిగిన సమస్యలు భూభారతిలో ఉండవు
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్
- భూ భారతి తో రైతులందరికీ న్యాయం
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా, శాలి గౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ధరణిలో సమస్యలు పరిష్కరించేం దుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో సమస్యలను పరిష్కరించే అధికారం తహసిల్దార్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఇవ్వడం జరిగిందని, 80 శాతం సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం వచ్చిందని, ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ, భూ భారతి వంటి అనేక ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ మనిషికి జీవనాధారమైన భూమి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని

## భూభారతి చట్టం రైతులకు చుట్టం



**తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి )** భూభారతి చట్టం రైతులకు ఇస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులకు భూభారతిలో పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని రైతుల బాధలను తీర్చడమే ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు భూభారతి చట్టం రైతులకు చుట్టమని చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలను రూపొందించడం చట్టం అమలు పరచడానికి క్షేత్రస్థాయి అధికారులు ఏర్పాటు భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూభారతి పోర్టల్ సమస్యలను పరిష్కరించేందుకు అ ధికారులు అనే నాలుగు మూల స్తంభాల ద్వారా సమస్యలు

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

- అదనపు కలెక్టర్ నారాయణ అమిత్



## చెరువులో విష ప్రయోగంతో చేపలు మృతి



**హాలియా,ఏప్రిల్29(ప్రజా జ్యోతి)** : అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ చినుకుంట చెరువులో అనుమానస్పద స్థితిలో చేపలు మృతి చెందిన సంఘ ఌట న మంగళవారం వెలుగులోకి వచ్చింది.మత్స్యకార సంఘం సొసైటీ లీజుకు ఇవ్వగా గుత్తే దారులు ప్రభుత్వం అందించిన చేపలతో పాటు మరికొన్ని మేలు రకం చేపలు పెంచుతుండగా అవి సుమారు కేజీ నుండి రెండు కేజీల వరకు పెరిగాయి.గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో విష ప్రయోగం చేయడంతో సుమారు ఐదు క్వింటాళ్ళకు పైగా చేపలు చనిపోయి తీవ్రంగా నష్టపోయినట్లు చైర్మన్ నాశన బోయిన వెంకటయ్య వాపోయారు. తక్షణమే ప్రభుత్వం సాయం అందించి మత్స్యకార సంఘం సొసైటీని ఆదుకోవా లని చెరువు చైర్మన్ నాశన బోయిన వెంకటయ్య,ఉప సర్పంచ్ మేక లింగయ్య,కార్యదర్శి కట్ల శ్రీను సభ్యులు కోరుచున్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి సిఐ చరమంద రాజు



**మఠంపల్లి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** మఠంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అందరు రౌడీషీటర్ లను మంగళవారం హుజూర్నగర్ సిఐ చరమందరాజు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.దీనిలో భాగంగా మఠంపల్లి మండల పరిధిలోని గ్రామాలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వారు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని,మండలం ప్రశాంతంగా ఉండడంలో వారు తగిన పాత్ర పోషించా లని శాంతిభద్రతలను విషయంలో క్రమశిక్షణతో ఉండాలి అని సూచించడం జరిగింది.అలాకాకుండా సూచనలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం పోలీసు వారు చర్యలు తీసుకుంటారని హెచ్చరించడమైనది.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ బాబు,ఏ ఎస్ఐ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా రెండోవ మహాసభలకు బయలుదేరిన వలిగొండ మండల నాయకులు



**వలిగొండ ఏప్రిల్29(ప్రజాజ్యోత్ ):** అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభలు యాదగిరిగుట్టలో జరుగె మహాసభకు బయలుదేరిన ఏఐవైఎఫ్ వలిగొండ మండల నాయకుల వాహనాన్ని ఏఐవైఎఫ్ సమితి జండా ఊపి ప్రారంభించిన సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్,రాజ్ గురు,సుకుదేవ్ చంద్రశేఖర్ ,ఆజాద్,అల్లూరి సీతారామరాజు,లాంటి అమరవీరుల వార సత్వాన్ని పుణికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలకు వేదికగా ముందుకు సాగుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి,సుద్దాల సాయికుమా ర్,ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి,మచ్చ లక్ష్మీనారాయణ ,నాయకులు మేడి దేవేందర్,నార్కట్ పల్లి,మచ్చగిరి, మామిడికాయల నరేష్ ,నూకల ఉదయ్, అంతటి రాము, చిరబోయిన శంకర్,రచ్చ శివరాజ్, బొడ్డు గౌతం,కందుకూరి సాయితేజ, బాలగోని మచ్చగిరి,ప్రశాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కబరస్థాన్లో బయటపడ్డ పురాతన శాసనాలు

**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** కోదాడలోని పాత కబరస్థాన్లో పురాతన శాసనాలు బయటపడ్డ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఓ వ్యక్తి భూస్థాపత కార్యక్రమం కోసం గుంత తవ్వుతుండగా పురాతన రాగి పలకలు బయటపడ్డయి ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కబరస్తాన్ లో చోటుచేసుకుంది కోదాడ డీఎస్పీ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. స్థానికంగా ఉన్న కబరస్తాన్ లో గుంత తవ్వుతుండగా పలు రకాల భాషలలో ఉన్న రాగి పలకలు లభ్యమయ్యాయని వక్ఫ్ బోర్డ్ సభ్యులు సమాచారం ఇవ్వడంతో వాటిని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కు సమాచారం అందించామని వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ వాజిద్ అలీ ,పట్టణ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి ఆర్ఐ రాజేష్, పోలీస్ రెవెన్యూ



సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శి పై దాడి చేసిన వారి పై చర్యలు చేపట్టాలంటూ...!



## - సబ్ కలెక్టర్ కు పి ఎస్ ల వినతి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి ):**విధినిర్వహణలో వున్న పంచాయతీ కార్యదర్శి పై అకారణంగా దూషిస్తూ దాడి చేసిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మిర్యాలగూడ మండల పంచాయతీ కార్యదర్శులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో శేషగిరి శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని ధీరావత్ తండాలో ఇందిరమ్మ లబ్ధిదారుల వెరిఫికేషన్ కోసం వచ్చిన ఇరిగేషన్ శాఖ ఏఈ కి సహాయంగా వెళ్లిన పంచాయతీ కార్యదర్శి కోలా సాయికుమార్ పై అదే గ్రామానికి చెందిన పానుగోతు నాగరాజు నానా దుర్భాషలాడుతూ దాడి చేశారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలను అమలు చేసే విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్యదర్శి పై దాడి చేసిన నాగరాజును చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ అధికారులకు భద్రత కల్పించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. వినతి పత్రాన్ని కార్యాలయ డి ఏ శ్రీనివాస శర్మ కు అందజే శారు. ఈ కార్యక్రమంలో కోడి రెక్క శైలజ, మాధవరెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, భద్రయ్య, బంటు మహేష్, బంటు విజయ్,బంటు సైదులు బంటు రేవతి, రమణ, జెస్సికా జ్యోతి సాయికుమార్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మెరుగైన వసతులు కల్పించాలి:కలెక్టర్ హనుమంతరావు

**వలిగొండ ఏప్రిల్29(ప్రజాజ్యోతి న్యూస్) :** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎండ తీవ్రతతో రైతులు ఇబ్బందులు పడకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం మండలం లోని ఎదుళ్లగూడెంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు ఎండకు ధాన్యం దగ్గరే ఉండి ఆరబెట్టి చూసుకోవాల్సి వస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది ఎదురవకుండా చల్లని మంచి నీరు, నీడ కోసం టెంట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తొందరగా తూకాలు చేసి వెంటనే ఎగుమతులు చేయాలని అన్నారు. రైతు వెంకటేష్ సహకారంతో అందజేసిన మజ్జిగ ను కలెక్టర్ స్వయంగా రైతులకు పంపిణీ చేసి,రైతు వెంకటేష్ ను అతని తండ్రిని కలెక్టర్ శాలువాలతో సన్మానించార ు.గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రైతులకు ఎవరైనా దాతలు



ముందుకు వచ్చి మజ్జిగ సరఫరా చేయాలని సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - అదనపు కలెక్టర్ నారాయణ అమిత్

**నల్గొండ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం జిల్లా కలెక్టర్ పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 33 మంది పిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు. ఇందులో 19 వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు రాగా,14 రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారం నిమిత్తం సమర్పించే దరఖాస్తులను జిల్లా అధికారులు ప్రత్యేకంగా పరిశీలన చేయాలని, ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వారి శాఖ పరిధిలో పరిష్కరించేవి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఒకవేళ పై స్థాయిలో ఫిర్యాదు పరిష్కారమయ్యేలా ఉంటే పై స్థాయికి వెంటనే పంపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్ డి ఓ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టం రైతులకు చుట్టం



**తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి )** భూభారతి చట్టం రైతులకు ఇస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులకు భూభారతిలో పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని రైతుల బాధలను తీర్చడమే ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు భూభారతి చట్టం రైతులకు చుట్టమని చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలను రూపొందించడం చట్టం అమలు పరచడానికి క్షేత్రస్థాయి అధికారులు ఏర్పాటు భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూభారతి పోర్టల్ సమస్యలను పరిష్కరించ ేందుకు అ ధికారులు అనే నాలుగు మూల స్తంభాల ద్వారా సమస్యలు పరిష్కరించే ందుకు తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొని రావడం జరిగిందని అన్నారు రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించడం జరుగుతుందని ఇప్పుడు మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చుటకు జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సుల ద్వారా పూర్తిగా అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్యను కలెక్టర్ ద్వారా కానీ కోర్టు ద్వారా కానీ పరిష్కరించే విధంగా ఉండేవని ప్రతి ఒక్కరు గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు వచ్చి సమస్యలపై దరఖాస్తులు ఇవ్వాలంటే ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూభారత్ చట్టం ద్వారా అధికారం వికేంద్రీకర ణ జరుగుతుందని సమస్యను బట్టి తహసిల్దారు ఆర్డిఓ కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చని అన్నారు త్వరలో గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పాలన అధికారి జిపిఓ నియమించబోతుందని అన్నారు భూభారతి చట్టం ఏప్రిల్ 14న ప్రారంభించి నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక మండలంలో అమలు చేస్తామని అక్కడ ఏమైనా సమస్యలు లేకపోతే భూభారతి చట్టంలో మార్పులు తెచ్చి సమస్యలను తీరుస్తామని తదుపరి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో భూభారతి చట్టం అమలు జరుగుతుందని అన్నారు భూమిని తమ కుటుంబ తమ సభ్యులుగా భావిస్తారని చాలామందికి బతకడానికి భూమిని ఆధారం ఆ భూమి తనదని నిరూపించుకునేందుకు పట్టాదారు పాస్బుక్కు ఉండాలని భూభారతి చట్టం ద్వారా 13 బి లకు పాస్బుక్ నందు అలాగే 2020 అక్టోబర్లో 2014 జూన్ 2 కి ముందు సాదా కాగితము స్టాంపు పేపర్ పై కొనుగోలు చేసి 12 సంవత్సరాలు సాగు చేస్తున్న వారు దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా దరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టా పాస్బుక్ నందు అప్లైటేడ్ చేస్తామని ఈ అవకాశం ధరణిలో లేదని అన్నారు గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునే వారిని భూభారతి చట్టం అమల్లో భాగంగా వారసత్వం భవతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామపంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తారని ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చని అలాగే పౌతీ అమలు అయిన తర్వాత కూడా మార్పులు అఫీలు చేసుకోవచ్చని అన్నారు ఈ అవకాశం ధరణిలో లేదని తెలిపారు గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 నా ప్రతి గ్రామంలో సదస్సును నిర్వహించి ప్రతి రైతుకు వన్బి అందజేస్తామని ఏదైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు విస్తీర్ణంలో మార్పులు మిస్సింగ్లు సర్వే నెంబర్లు సవరణ లాంటి ప్రతి సమస్యకు మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారని తెలిపారు ఆధార్ వల్ల ప్రతి ఒక్కరు భూమిని భూధార్ అనే యూనిక్ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూభారతి పోర్టల్ లో అప్లైడ్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు తెలిపారు రాబోవు రోజుల్లో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని అన్నారు రైతు సంఖ్యలు విడిపించేలా భూభారత్ చట్టం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని ఇక నుండి భూ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ అధినేత 27న వరంగల్లో ఆయన మాట్లాడుతూ ప్రతిదీ పేల్ పేల్ పేల్ అని మాట్లాడాలని అన్నారు 10 సంవత్సరాలు పాలన చేసిన ఆయనను ప్రజలు ఛీ కొట్టినా కానీ బుద్ధి రాలేదని అన్నారు గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓడిపోయిన అహంకారం మాత్రం తగ్గలేదని అన్నారు తాను ఢిల్లీ పార్లమెంటు సమావేశాల్లో 100% హాజరయ్యానని అన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఒక్కసారి వచ్చి ప్రజా సమస్యలను వివరించే ప్రతిపక్ష నాయకుడే లేకుండా పోయారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్పై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీరారెడ్డి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ఏసీబీ రమేష్ కుమార్ తహసిల్దార్ దేశ నాయక్ ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి నాయకులు ధనావత్ శంకర్ నాయక్ ఏలగల రాజయ్య చాడ భాస్కర్ రెడ్డి బో రెడ్డి హనుమంత రెడ్డి సోన్నాయిల రఘు శత్రు నాయక్ ధనావత్ భాస్కర్ నాయక్ రాజారాం నాయక్ దేవరూపాల ఐలయ్య సీఐ కొండలరావు ఎస్సై తక్యుద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ కల్పన ఆర్ఐలు జహంగీర్ రఘు రామారావు ఏవో ఉమాశ్రీ ఏపిఎం యాదగిరి అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మే 25 లోగా బ్యాంక్ అనుమతి పత్రాలు ఇవ్వాలి




## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి)బీ రాజీవ్ యువ వికాసం పథకం కింద గుర్తించిన లబ్ధిదారులకు మే 25 లోగా బ్యాంకులు సమ్మతి పత్రాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజు యువ వికాసం పై సంబంధిత శాఖ అధికారులతో నిర్వహించి మాట్లాడుతూ బ్యాంకర్లు రాజీవ్ యువ వికాస పథకం కింద గుర్తించిన లబ్ధిదారులకు అనుమతి ఇవ్వడంలో జాప్యం చేయవద్దని కోరారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా అమలు చేస్తున్న పథకంలో రాజీవ్ వికాస్ పథకం ఒకటని మండల స్థాయి కమిటీలను గుర్తించిన అర్హులైన వారికి మే 25 నాటికి సమ్మతి పత్రాలను ఇవ్వాలని చెప్పారు. అంతేకాక లబ్ధిదారులకు బ్యాంకులలో జీరో అకౌంట్ ప్రారంభించాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు చేసే సబ్సిడీ మొత్తం జీరో అకౌంట్ లో జమ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం శ్రమిక్, ఇంచార్జ్ ఈడియస్ సి కార్పొరేషన్ మాన్య నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శత్రువు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అల్లిపురం గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా



**మఠంపల్లి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రం అల్లిపురం గ్రామంలో ఇటీవల జరుగుతున్న క్రిస్టియన్స్ మరియు హిందువులు మధ్య కొన్ని రోజులుగా తరచు గొడవలు జరుగుతున్న విషయం తెలుసుకున్న హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు,మఠంపల్లి ఎస్సై బాబు మరియు మండల ఎంపీడీఓ జగదీష్ కుమార్,గ్రామపంచాయతి కార్యదర్శి నరేందర్ రెడ్డి కలిసి గ్రామ పెద్దలను సమావేశపరిచి వారి ఇరువురి మధ్య జరుగుతున్న ఆర్చి సమస్య గురుంచి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు, కలుగకుండ వారి సమస్యను పరిష్కరించడం జరిగినది.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి ఎక్స్ రోడ్డు వద్ద మంగళవారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. కాల్వపల్లి గ్రామానికి చెందిన కళ్లెం ఎల్లయ్య తన సొంత ట్రాక్టర్ లో ఇసుక రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

## తాటిచెట్టు పైనుండి పడి గీతాకార్మికునికి తీవ్ర గాయాలు



**వలిగొండ ఏప్రిల్29(ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని గొల్లపల్లికి చెందిన గోడల వెంకటేశం గౌడ్(51) మంగళవారం కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కింద పడి తీవ్రమైన గాయాలు అయ్యాయి. వెంటనే అతనిని ప్రైవేటు వాహనంలో రామన్నపేట ప్రభుత్వ తరలించారు. అక్కడి వైద్యులు అతనికి ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

## మైనార్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తాం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** కోదాడలో మైనర్ లు వాహనాలు నడుపుతున్నట్లయితే గుర్తించిన పట్టణ ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ శివశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైక్ నడుపుతున్న ఫోటోను కానీ వీడియోలు కానీ తమ అధికారి చరవాణి 8712686009 నంబర్ పంపాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు ఓపెన్ గా ఉంచుతామని తెలిపారు. మైనర్లకు ప్రమాదాలు జరగకుండా కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- 80% భూ సమస్యలు తహసిల్దార్ వద్దని పరిష్కారం
- ధరణితో కలిగిన సమస్యలు భూభారతిలో ఉండవు
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్
- భూ భారతి తో రైతులందరికీ న్యాయం
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి









**నల్గొండ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా, శాలి గౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ధరణిలో సమస్యలు పరిష్కరించేం దుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో సమస్యలను పరిష్కరించే అధికారం తహసిల్దార్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఇవ్వడం జరిగిందని, 80 శాతం సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం వచ్చిందని, ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ, భూ భారతి వంటి అనేక ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ మనిషికి జీవనాధారమైన భూమి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. ధరణి వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకొచ్చిందన్నారు. ధరణిలో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారని, తమ ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం కల్పించే విధంగా స్పష్టమైన చట్టం భూభారతి ని తీసుకువచ్చిం దన్నారు. దీనిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతు భరోసా, రైతు బీమా వంటివి అమలు చేయడం జరుగుతున్నదని, అలాగే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, దాంతోపాటు ఇటీవల సన్న బియ్యం వంటి ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణిని రద్దుచేసి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పిన విధంగానే భూ భారతి కొత్త చట్టం తీసుకురావడం జరిగిందని, తమ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం వల్ల ఎవరు కోర్టుకు, ట్రిబ్యునల్ కు వెళ్లాల్సిన అవసరం లేదని, 80శాతం భూ సమస్యలు తహసిల్దార్ తో, తక్కినవి ఆర్డీవో, జిల్లా కలెక్టర్ ద్వారానే పరిష్కారం అవుతాయని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో భూములకు సంబంధించి ఉన్న సమస్యలను భూ భారతిలో పరిష్కరించేందుకు ఉన్న వెసులుబాట్లను వివరించారు. రికార్డుల సవరణకు భూ భారతిలో ఆ అవకాశం ఉందని తెలిపారు. భూములకు సంబంధించిన రికార్డులను ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఏవైనా తప్పులుంటే సరి చేసుకోవచ్చని పేర్కొన్నారు. జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అమల్లోకి వస్తుందని, చట్టం ఇదివరకే అమలులో ఉందని చెప్పారు. రైతులు భూములను ఎవరు అన్యాక్రాంతం చేసుకోవడానికి భూ భారతిలో అవకాశమే లేదని, సరైన ఆధారాలు రికార్డులు కలిగి ఉండి మోక మీద ఉంటే చాలు అన్నారు. అనంతరం నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, భూభారతి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు శంకర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మురళి, వైస్ చైర్మన్ నరసింహ, మహేందర్ రెడ్డి, తహసిల్దార్ సైదులు, ఎంపీడీవో జ్యోతి, ఇతర మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడిలో అమరులకు నివాళులు

- కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించిన యూటీఎఫ్ కార్యకర్తలు
- ఉగ్ర వాదుల దాడి హేయమైన చర్య.... జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు




**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ లోని ప హాల్గావు లో ఉగ్రవాదుల దాడిలో అమరులైన యాత్రికులకు ఆత్మ శాంతి చేకూరాలని టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాజీవ్ చౌక్ సెంటర్ లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ అమాయక ప్రజలపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్యని ఉగ్రవాదుల దాడిని టీఎస్ యుటిఎఫ్ సంఘ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దాడికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో హింసకు తావు లేదన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కార్యదర్శి జ్యోతి ఆడిట్ కమిటీ సభ్యులు టి ఏ జనార్ధన్ , జిల్లా అకడమిక్ సెల్ సభ్యులు చందా శ్రీనివాసరావు,మండలాల బాధ్యులు సైదిరెడ్డి మైసయ్య శ్రీనివాసరావు , ఉపేందర్,బాబు, బచ్చయ్య, సైదులు, శ్రీనివాస్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు హర్షవర్ధన్ రాజు ,కిషోర్, హమీద్, రషీద్, సుమిత్ర, సాహెబ్ అలీ తదితరులు ఉన్నారు.

## భూ భారతి చట్టం ద్వారా ప్రతి భూ సమస్య పరిష్కారం

- భూ సమస్యలకు సత్వర పరిష్కారం.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



**మోతె ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి ):** మంగళవారం మండల కేంద్రంలోని స్వస్తిక్ ఫంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ జ్యోతి ప్రజ్వలన చేసి భూభారతి అవగాహన సదస్సును ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భూ భారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. తెలంగాణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించడం, మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చే ందుకు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల వారిగా భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను రైతుల సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ద్వారా 13(బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో 2014 జూన్ 2 కి ముందు సాదా కాగితం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సంవత్సరాలు సాగు చేస్తున్న వారు దరఖాస్తు చేసుకున్న సాదాబై నామ దరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదారు పాసుబుక్ నందు అప్డేట్ చేస్తామని,ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు. గతం లో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూభారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం/పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామ పంచాయతీలలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు అని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డులు నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతుకి 1(బి) అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు విస్తీర్ణంలో మార్పులు మిస్సింగ్ సర్వే నెంబర్ సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు,జలసాధన సమితి అధ్యక్షులు దుషర్ల సత్యనారాయణ,మండల ప్రత్యేకాధికారి సీతారాం నాయక్, తహసిల్దారు శ్రీకాంత్, ఎంపీడీవో ఆంజనేయులు,ఎస్సై యాదవేందర్ రెడ్డి,ఏఓ అరుణ ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల.ఉద్యోగులు రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ప్రైవేటు ఆసుపత్రుల పై అధికారుల ఆకస్మిక తనిఖీలు..

### క్షేత్ర స్కానింగ్ సెంటర్, సాహితీ ఆసుపత్రికు నోటీసులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి ) :** మిర్యాలగూడపట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో మంగళవారం పిసిపిఎన్డిటీ యాక్ట్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగాబహుళ సభ్య కమిటీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఆసుపత్రి రిజిస్ట్రేషన్, రేడియాలజిస్టు,పాతలాజిస్ట్, ఆసుపత్రి లైసెన్స్ రెన్యువల్, అగ్నిమాపక పరికరాలు, ధరల పట్టిక, డాక్టర్ల విద్యార్హతలు తదితరఅంశాలను ఆకస్మిక తనిఖీలు చేసి పరిశీలించారు.మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి రివర్ హాస్పిటల్, దివ్య హాస్పిటల్ స్పందన హాస్పిటల్, సాహితీ హాస్పటల్, మరో రెండు ప్రైవేట్ ఆస్పత్రులను పరిశీలిం చారు. రికార్డ్ నిర్వహణ సరిగా లేని క్షేత్ర స్కానింగ్ సెంటర్, సాహితీ హాస్పిటల్ లకు నోటీసులు జారీ చేసినట్లుఅధికారులు తెలిపారు.కొన్ని లోటుపాట్ల ను గుర్తించి తగు సూచన లు ఇచ్చి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.లోటుపాట్లు పునరావృతం అయినచో స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ అరుంధతి,డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి,నల్లగొండ సీహెచ్ఓ నర్సింహా,సిహెచ్ఓమోతీలాల్,హెచ్ఇఓ ప్రభాకర్, డిఇఓ రమేశ్, హెల్త్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.